ప్రచారంలో కారు జోరు..

- తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్
- నియోజకవర్గంలో విస్తృతంగా నాయకుల పర్యటన
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన
- మంత్రి నిరంజన్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్న జనం



గోపాల్‌పేట మండలం తాడిపర్తిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

వనపర్తి, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ) : 65ఏండ్ల ఉమ్మడి రాష్ట్ర పాలనలో అన్నివిధాలుగా అణచివేతకు, వెనుకబాటుకు గురైన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టించి దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారు. ఇందుకు సీఎం సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపారు. ఎంతోకాలంగా తాగు, సాగునీటికి గో సపడ్డ ప్రజలకు కృష్ణా జలాలను తీసుకొచ్చి నీళ్ల నిరంజనుడిగా పేరు పొందారు. అంతేకాకుండా ఇరుకుగా ఉన్న రోడ్లను విశాలంగా మార్చడంతో పాటు విద్యాకేంద్రంగా ఉన్న వనపర్తికి పేదలకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో మెడికల్, మత్స్య, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలలను తీసుకొచ్చి బంగారు భవిష్యత్‌కు బాటలు వేశారు. రానున్న కాలంలో ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపర్చేందుకు ఐటీని సైతం నెలకొల్పేందుకు ఇటీవలే మంత్రి కేటీఆర్‌తో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అన్ని రంగాల్లో మంత్రి ని రంజన్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గులాబీ పార్టీ కార్యకర్తలు, నాయకులు ముమ్మరంగా ప్ర చారం నిర్వహిస్తున్నారు. వీరికి గ్రామా లు, పట్టణాల్లో ప్రజలు బ్రహ్మరథంపడుతున్నారు.

ముమ్మరంగా ప్రచారం..

ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫాం అందుకున్న మంత్రి సింగిరెడ్డి పక్కా ప్రణాళికతో నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను చుట్టి వస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సాంప్రదాయంగా ముందుగా ఖిల్లాఘణపురం మండలంలోని గట్టుకాడిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఇటీవలే అక్కడి నుండి ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలోని రెండు మున్సిపాల్టీలు, మిగితా మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారాలను ముమ్మరంగా చేపట్టారు. ఆయా వార్డు సభ్యులు, గ్రామాల్లోని నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు ప్రచార బాధ్యతలను చేపట్టి ప్రజల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. ఓటర్లను కలుస్తూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తోపాటు మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. పల్లెనిద్రలు సైతం చేపట్టి ప్రజలను అనుసరిస్తూ మరోసారి సింగిరెడ్డి గెలుపునకు ఎంతో కృషి చేస్తున్నారు. అలాగే నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్‌రెడ్డి తనదైన శైలిలో ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే మంత్రి కేటీఆర్ వనపర్తి పట్టణంలో బహిరంగ సభను నిర్వహించి మరోసారి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలుపునకు శ్రీకారం చుట్టారు. ఈనెల 26న సీఎం కేసీఆర్ వనపర్తిలో ఎన్నికల బహిరంగ సభలో పాల్గొనేలా బీఆర్ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇలా వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు పకడ్బందీగా ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోపాల్‌పేట, అక్టోబర్ 22 : ఉమ్మడి మండలంలో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ.. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి భారీ మెజార్టీతో గెలుపించాలని ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. అదేవిధంగా ఈనెల 26న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలి రావాలని కోరారు.

ఖిల్లాఘణపురం మండలంలో..

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 22 : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్ సహకారంతో వనపర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఖిల్లాకు సాగునీటిని తీసుకు వచ్చి బీడుభూముల్లో బంగారు పంటలు పడేలా కృషి చేశారన్నారు. గత ఎన్నికల్లో మంత్రి నిరంజన్‌రెడ్డికి ఇచ్చిన మెజార్టీకి మించి రానున్న ఎన్నికల్లో రెట్టింపు మెజార్టీతో గెలిపించుకుందామని ప్రజలను కోరారు.

ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత

వనపర్తి రూరల్, అక్టోబర్ 22 : ఆధ్మాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి అధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని రామాలయం వీధిలో త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాసన్న, వేణుగోపాల్, బాలకృష్ణ, జహంగీర్, శివ, సీమయ్య, శైలజ, జ్యోతి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ ఎత్తిన ఎస్పీ రక్షిత కే మూర్తి

వనపర్తి టౌన్, అక్టోబర్ 22 : దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షితా మూర్తి ఆడిపాడారు. అనంతరం సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు చెన్నమ్మథామస్, షీటీం సభ్యులు ఇందిర, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

వనపర్తి టౌన్/రూరల్, అక్టోబర్ 22 : జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలు, మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీదేవిగా, అయ్యప్పస్వామి, బ్రహ్మంగారి ఆలయంలో దుర్గాదేవిగా , మున్నూరు కాపు మహిళా సంఘం, వివిధ మండపాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. వనపర్తి మండలంలోని రాజపేటలో రాజరా జేశ్వరి, అభయాంజనేయ స్వామి ఆలయాల్లో ఆదివారం దుర్గాదేవిగా అమ్మవారు దర్శనమిచ్చారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, అక్టోబర్ 22 : మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన బిల్లకంటి రామారావు(70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం మృతుడి కుటుంబాన్ని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, ఉపసర్పంచ్ నాగరాజు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు శ్రావణ్‌కుమార్, విష్ణు, శివకుమార్, కుర్మయ్య, రవి, జాంప్లా నాయక్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఆదివాసీల గొంతుక కొమురంభీం

కొమురంభీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 22 : ఆదివాసీల గొంతుక పోరాటయోధుడు కొమురం భీం అని ఉద్యోగ, ప్రజాసంఘాల నాయకులు రాజరాంప్రకాశ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కొమురంభీం జయంతిని జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ్‌ముఖ్, నిజాం, రజకార్లు, భూస్వాములు, దొరలను ఎదిరించి పోరాటం చేసి ఆదివాసీల హక్కుల కోసం పోరాడారన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కవి, పండితులు గిరిరాజాచారి, డాక్టర్ నాయకంటి నరసింహాశర్మ, నాగరాజు, వెంకటస్వామి, నాగరాజు, బాలేమియా, ప్రజా సంఘాల నాయకులు పరమేశ్వరచారి, గంగాధరచారి, సత్యం, కిరణ్‌చారి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899
NT-MBNR

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HOUSE FOR SALE

★House for sale. ఇల్లు అమ్మబడును. శుభాష్‌వాడ, వనపర్తి టౌన్‌లో సెల్ : 9160161006.
NT- MBNR

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

CHANGE OF NAME

I, **TAJUDDIN** S/o **MOHAMMED BASHEERUDDIN**, aged 36 years, residing at H.No. 6-5-55/H/10/E/A/1, Habeeb Nagar, Mahabubnagar, T.S.-509001, hereby announce that I have officially changed my name to **TAJUDDIN MOHAMMED** for all future purposes

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794